నిప్పుల నేలపై పచ్చని పందిళ్లు

- నల్లబంగారు నేలన హరిత సింగారం
- ఆరు కోట్ల మొక్కలు నాటిన సింగరేణి సంస్థ
- 12 ఏరియాల్లోని 34 ప్రదేశాల్లో ఫారెస్టులు
- సీఎండీ బలరాం..హరితయజ్ఞ ఫలితం
- ఈ యేడు మరో కార్యక్రమానికి శ్రీకారం

సింగరేణి ఆధ్వర్యంలో పెంచిన హరితవనం

మొక్కలు నాటుతున్న సీఎండీ బలరాం

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర మంతటా ఎండలు ఒకెత్తయితే.. సింగరేణిలో మండే ఎండలు మరో ఎత్తు. ఈ ప్రాంతంలో నమోదయ్యే గరిష్ఠ ఉష్ణోగ్రతల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అటు కాలుష్యం, ఇటు తీవ్ర ఎండలతో సింగరేణి ప్రాంత ప్రజల పరిస్థితి తలుచుకుంటేనే భయానకం. అయినా ఇక్కడివాళ్లు ఎంతో కొంత ఉపశమనం పొందుతున్నారంటే ఆయా ప్రాంతాల్లో సింగరేణి సంస్థ పెంచిన వనాలే కారణం. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ 6కోట్ల మొక్కలు నాటగా, దీనివెనుక పర్యావరణ ప్రేమికుడు, సంస్థ సీఎండీ బలరాం చొరవ ప్రత్యేకం. ఆయన కృషితో నిప్పుల నేలపై పచ్చని పందిళ్లు పరు చుకున్నాయి. నల్లనేలన హరిత యజ్ఞాన్ని కొనసాగిస్తున్న సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, 2024 -25లో 'ప్రతి అడుగు పచ్చదనం' నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు.

మండే మట్టికి చల్లదనం

భగభగ మండే మట్టిపై పచ్చదనాన్ని పెంచి చల్లదనాన్ని పంచాలన్నదే బలరాం అభిమతం. ఇందు కోసం సింగరేణి ఏరియాల్లో మొక్కలు నాటే మహా యజ్ఞాన్ని ఐదేండ్లుగా కొనసాగిస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా తానొక్కడే 18వేల మొక్కలు నాటి పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిన్నారు. సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లోని 34 ప్రదేశాల్లో మినీ ఫారెస్టులను రూపొందించారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా..

మహబూబ్‌నగర్ జిల్లాలో కడుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన బలరాంకు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నప్పటి నుంచే మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి. సింగరేణి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. 2019లో ప్రపంచ పర్యావరణ దినోత్సవమైన జూన్ 5న కొత్తగూడెంలోని బంగ్లాస్ ఏరియాలో 108 మొక్కలు నాటి వృక్ష మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత శ్రీరాంపూర్ ఉపరితల గని మట్టికుప్పపై 2019 జూలై 20న గంటల వ్యవధిలోనే 1,237 మొక్కలు నాటి అందర్నీ ఆశ్చర్యచకితులను చేశారు. అదేరోజు జైపూర్ ఎన్టీపీసీలో 501 మొక్కలు, ఇలా ఒకే రోజు 1,700కు పైగా మొక్కలు నాటారు. 2021 జూలై 24న రామగుండంలో 12వేల మొక్కలు నాటగా, 2022 ఫిబ్రవరిలో కొత్తగూడెం బంగ్లాస్ 205 గులాబీ మొక్కలను (రోజ్‌గార్డెన్) మియావాకి పద్ధతిలో నాటారు. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ కూడా చేశారు. బలరాం సేవలకు పలు అవార్డులు దాసోహమయ్యాయి. అంతరించిపోతున్న అనేక జాతుల మొక్కలను బలరాం పరిరక్షిస్తున్నారు. జమ్మి, రావి, మర్రి, జువ్వి, సీమ చింత, వేప వంటి 20 జాతుల మొక్కలను పెద్ద ఎత్తున నాటారు. కోతులకు ఆహారం అందించేందుకు ఆర్కే-5 గని (శ్రీరాంపూర్) సమీపంలో 600కు పైగా పండ్ల మొక్కలు నాటగా వాటిలో కొన్ని ఫలాలనిస్తున్నాయి. పక్షులు, జంతువులకు ఇవి ఆలవాలమవుతున్నాయి. నాటిన ప్రాంతాల్లో 90శాతానికి పైగా మొక్కలు ఎదిగాయి.

శ్రీరాంపూర్ : జెండా ఎగురవేస్తున్న జీఎం సంజీవరెడ్డి

రెబ్బెన : జెండా ఆవిష్కరిస్తున్న బెల్లంపల్లి జీఎం రవిప్రసాద్

మందమర్రి : జెండా ఆవిష్కరిస్తున్న జీఎం మనోహర్

సింగరేణిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

- ఉత్తమ కార్మికులకు సన్మానం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీరాంపూర్‌లో ఉత్తమ కార్మికుడిని సన్మానిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జూన్ 2 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ వద్ద ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం సంజీవరెడ్డి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జీఎం ఆఫీస్ వద్ద తెలంగాణ అమర వీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా విష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ సింగరేణిని రక్షించేందకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో సింగరేణి సంస్థ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఇప్పటికే దేశంలోనే సింగరేణి ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఎస్వోటూ జీఎం పురుషోత్తంరెడ్డి, డీవైజీఎం అరవిందరావు, ఏజెంట్లు రాముడు, ఏవీ రెడ్డి, శ్రీనివాస్, డీవైపీఎం కాంతారావు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో..

శ్రీరాంపూర్, జూన్ 2 : తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోల్‌బెల్ట్ శ్రీరాంపూర్‌లోని గనులు, డిపార్ట్‌మెంట్లలో కార్మికులు ఉద్యోగులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ గనిపై మేనేజర్ అబ్దుల్ ఖాదర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆర్‌కే 6గనిపై గని మేనేజర్ తిరుపతి జెండా ఆవిష్కరించారు. ఆర్‌కే 7గనిపై మేనేజర్ శ్రీధర్ జాతీయ జెండా ఆవిష్కరించి, జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్మికులకు స్వీట్లు పంచి పెట్టారు. పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఎస్ఆర్పీ ఓసీపీ, 1, 3గనులపై, సివిల్ ఆఫీస్ వద్ద ఎస్ఆర్పీ 3 గని మేనేజర్ సంతోష్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గనిపై టీబీజీకేఎస్ ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్, మాజీ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి కార్మికులు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పటాకలు పేల్చుతూ ఆటా పాటలతో సంబురాలు నిర్వహించారు. ఎస్ఆర్పీ 1గనిపై ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, పిట్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్, మాజీ ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, ఉత్తేజ్‌రెడ్డి, సాధుల భాస్కర్, వెంకట్‌రెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన, జూన్ 2: బెల్లంపల్లి ఏరియా లోని గోలేటిటౌన్‌షిప్ లో సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం గోలేటి జీఎం కార్యాలయంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ జెండా ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. గ్రంథాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం బెలూన్‌లు వదిలి, జెండా ఊపి తెలంగాణ రన్ ప్రారంభించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి ప్రారంభమైన తెలంగాణ రన్ బస్టాండ్, కార్మికకాలనీల మీదుగా జీఎం కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏరియా జీఎం రవిప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మచ్చగిరి నరేందర్, సేవా ఉపాధ్యక్షురాలు నళిని, ఏరియా ఇంజినీర్ తిరుమల్ రావు, పీఈ వీరన్న, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, మేనేజర్ మహేశ్, సివిల్ (ఎస్ఈ) బాషా, ఈఈ రాజేంద్రప్రసాద్, సీనీయర్ సెక్యూరిటీ అధికారి వరప్రసాద్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ మురహరిరావు, సేవా సమితి సభ్యులు సోల్లు లక్ష్మి, కుందారపు శంకరమ్మ లతో పాటు పలువురు ఉన్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, జూన్ 02: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జీఎం ఎ. మనోహర్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి సూపర్ బజార్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. సూపర్ బజార్ సెంటర్ నుండి రామాలయం చౌరస్తా వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు అక్బర్‌అలీ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డీవైపీఎం ఎండీ ఆసిఫ్, ఎస్ఎస్వో రవి పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : నృత్యం చేస్తున్న కళాకారులు

మందమర్రి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మందమర్రిలో ఉత్తమ కార్మికుడి దంపతులను సన్మానిస్తున్న జీఎం మనోహర్

నస్పూర్‌లో టీబీజీకేఎస్ ఆఫీస్ ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

సీసీసీ నస్పూర్, జూన్ 2: నస్పూర్‌కాలనీలో ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన కార్యాలయాన్ని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నుంచి టీబీజీకేఎస్ యూనియన్ పుట్టిందన్నారు. దాదాపు 12 సంవత్సరాల పాటు సింగరేణిలో గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బొగ్గు గని కార్మికులకు అనేక హక్కులు కల్పించి, డిమాండ్లను పరిష్కరించిందని తెలిపారు. సింగరేణిలో యూనియన్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కార్మికుల హక్కులపై పోరాటాలు చేస్తామన్నారు. ఏరియా నాయకత్వం కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుకుని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్, ఏరియా మాజీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బండి రమేశ్, బ్రాంచ్ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, నాయకులు పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, గొర్ల సంతోష్, వెంకట్ రెడ్డి, గడ్డం మహిపాల్‌రెడ్డి, పత్తిపాక రవి చంద్ర, ఉత్తేజ్‌రెడ్డి, సతీశ్, దుర్గం రవి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో ఘనంగా వేడుకలు

ఎస్టీపీపీలో జెండా వందనం చేస్తున్న జీఎం బస్వీరెడ్డి

జైపూర్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జైపూర్ మండలం ఎస్టీపీపీలో, ఇందారం ఓపన్‌కాస్టు గనిపై ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్టీపీపీలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం బస్వీరెడ్డి జెండా ఆవిష్కరించి ఉద్యోగులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందారం ఓపెన్‌కాస్టు గనిపై ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎస్టీపీపీలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.